**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12,   Fax : 27665013,  Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్ధం/ ప్రసారార్ధం:                                                    తేది: 12.02.2021

# మహిళలు, బాలికలపై పెరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలి
## సమగ్ర ప్రణాళికను రూపొందించి, అమలు చేయాలి

రాష్ట్రంలో షీ టీమ్స్ ద్వారా పూర్తి భద్రత కల్పిస్తున్నామని ప్రభుత్వం ప్రచారార్భాటం సాగిస్తున్నప్పటికీ మహిళలు, బాలికలపై హింస, వేధింపులు, దాడులు, హత్యలు, అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వారికి భద్రత లేకుండా పోయింది. వీటిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం, మహిళా కమిషన్ ఈ ఘటనలపై విశ్లేషణ చేసి, సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని, బాధితులు సంఘంలో నిలదొక్కుకోవడానికి అవసరమైన పరిస్థితులు కల్పించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఈ నెల 11న ఫార్మసీ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన సభ్య సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనికి పాల్పడినవారంతా 25 నుండి 35 యేళ్ళ వయస్సున్నవారేనని, గతంలో కూడా కాలేజీలకు, ఉద్యోగాలకు ఒంటరిగా వెళ్ళే మహిళలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి నేరాలకు ఒడిగట్టారని వారి నేర చరిత్ర చెబుతున్నది. ఇలాంటి వారిపై నిఘా వ్యవస్థ ఏమైంది? జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో 14యేళ్ళ బాలికపై అత్యాచారం, అల్వాల్‌లో ఏడేళ్ళ బాలికపై లైంగిక దాడి, నారాయణగూడలోని ఒక కాలేజీ విద్యార్థినిపై ఉపాధ్యాయుల లైంగికదాడి, ఖమ్మంలో బాలికపై అత్యాచారం చేసి నిప్పటించడం లాంటి ఘటనలు మహిళలపై పెరుగుతున్న నేరాలకు అద్దంపడుతున్నాయి. ఇక పోలీస్ స్టేషన్లల్లో నమోదు కాని కేసులు ఇంకెన్నో. విచ్చలవిడిగా లభ్యమవుతున్న అసభ్య అశ్లీల సాహిత్యం, సినిమాలు, అశ్లీల వెబ్‌సైట్స్, పబ్బులు, మద్యం లాంటివి  నేరాలకు ప్రధాన కారణాలవుతున్నాయి. వీటిని నియంత్రించాలి.

మహిళా ఉద్యమ సుదీర్ఘ పోరాటం తర్వాత ఏర్పాటైన రాష్ట్ర మహిళా కమిషన్ ఈ నేరాలను అరికట్టడంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి. బాలికలకు పాఠశాల విద్యనుండే సిలబస్‌లో ఆత్మరక్షణ కోర్సులను చేర్చి బడ్జెట్‌ను కేటాయించాలి. మారుమూల ప్రాంతాలకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును పెంచి బస్టాపులు, కూడళ్ళల్లో షీటీమ్స్ ద్వారా బాలికలకు, మహిళలకు భద్రత, భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి